Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 28 ] AMARAVATI, WEDNESDAY, 24th NOVEMBER , 2021.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 24th November, 2021.

### L. A. Bill No. 28 of 2021

**A BILL FURTHER TO AMEND THE JAWAHARLAL NEHRU TECHNOLOGICAL UNIVERSITIES ACT, 2008.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy second year of the Republic of India as follows: -

1. (l) This Act may be called the Jawaharlal Nehru Technological Universities (Amendment) Act, 2021, Short title and commencement.

(2) It shall come into force on such date as the State Government may, by notification, appoint.

**2.** In the Jawaharlal Nehru Technological Universities Act, 2008 (hereinafter referred to as the Principal Act), section 46 along with the proviso thereunder shall be re-numbered as sub-section (1) of that section and after that sub-section as so renumbered, the following sub-section shall be added, namely:- Amendment of section 46. Act No.30 of 2008.

"(2) The divisible funds of Jawaharlal Nehru Technological University, Kakinada shall be divided proportionately with Jawaharlal Nehru Technological University-Gurajada, Vizianagaram (JNTU-GV) as per agreement arrived at among the two Universities."

Amendment of Scfaedule-II.

**3. In the Schedule-II to the Principal Act, in the table, -**

(i) In column (1), serial Nos.1, 2 and 3 shall be renumbered as serial Nos. 2, 3 and 4 respectively;

(ii) In column (3) against serial No.2 as so renumbered, items 1, 2 and 3 shall be omitted and items 4, 5, 6, 7 and 8 shall be renumbered as items 1, 2, 3, 4 and 5 respectively;

(iii) Before the serial No.2 as so renumbered, the following entries shall be added in columns (1), (2), (3) and (4) respectively, namely

| | | | |
|---|---|---|---|
| 1. | Jawaharlal Nehru Technological University-Gurajada, Vizianagaram | Area comprising this District of :<br><br>1. Srikakulam<br>2. Vizianagaram<br>3. Visakhapatnam | Vizianagaram |

## STATEMENT OF OBJECTS AND REASONS

Government of Andhra Pradesh is making strides in the education sector and committed towards improving accessibility and quality as envisioned in the National Education Policy. The National Education Policy 2020 recommends establishing one large multidisciplinary Higher Education Institution in or near every district of the state by 2030. In order to achieve this, each district of the state should have at least one State University. However, in Vizianagaram district there is no State University. Thus, the government , proposes to establish Jawaharlal Nehru Technological University- Gurajada in Vizianagaram (JNTU-GV).

The proposed amendment will establish JNTU-Gurajada, Vizianagaram, which will become the only State Technological University in the northern Andhra Pradesh. The students from Visakhapatnam, Vizianagaram and Srikakulam. districts will be significantly benefited by the proposed University.

At present 238 colleges are affiliated to JNTU-Kakinada (JNTU-K) and it is spread over eight districts in the State of Andhra Pradesh. The proposed University will cover three districts out of the eight districts under JNTU-K; Visakhapatnam, Vizianagaram and Srikakulam. The affiliated Colleges located around Bobbili and Srikakulam are far away from JNTU-K. Vizianagaram is located in the centre for the above mentioned three districts. Thus, the proposed University can monitor the affiliated Colleges in the three districts and consequently governance can be improved.

Furthermore, the academic year 2021-22 has already begun from the month of October 2021, thus it is imperative to establish the University without any further delay so as to make University functional with effect from the academic year 2021-22.

In order to achieve the aforesaid objects, the Government have decided to make suitable amendments to the Jawaharlal Nehru Technological Universities Act, 2008.

This Bill seeks to give effect to the above decisions.

**Dr. AUDIMULAPU SURESH,**
MINISTER FOR EDUCATION.

## FINANCIAL MEMORANDUM

The proposal pertains brining out an Amendment to Jawaharlal Nehru Technological Universities (Amendment) Act, 2008.

The Government shall provide the required funds to Jawaharlal Nehru Technological University- Gurajada, Vizianagaram (JNTU-GV).

**Dr. AUDIMULAPU SURESH,**
MINISTER FOR EDUCATION.

## MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The Jawaharlal Nehru Technological Universities (Amendment) Bill, 2021, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**Dr. AUDIMULAPU SURESH,**
MINISTER FOR EDUCATION.

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature.

## ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

**ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2021, నవంబరు నెల, 24వ తేదీన ప్రవేశపెట్టబడినది.**

## 2021లోని 28వ శాసనసభ బిల్లు

**జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయముల చట్టము, 2008ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై రెండవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయముల (సవరణ) చట్టము, 2021 అని పేర్కొనవచ్చును.

(2) ఇది రాష్ట్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి రావలెను.

46వ పరిచ్ఛేదమునకు సవరణ. 2008లోని 30వ చట్టము.

2. జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయముల చట్టము, 2008 (ఇందు ఇకమీదట ప్రధాన చట్టమని పేర్కొనబడు)లోని 46వ పరిచ్ఛేదము దాని క్రింద గల వినాయింపుతో సహా ఆ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)గా తిరిగి అంకె వేయవలెను మరియు ఆ విధముగా తిరిగి అంకె వేయబడిన ఆ ఉప-పరిచ్ఛేదము తరువాత ఈ క్రింది ఉప-పరిచ్ఛేదమును చేర్చవలెను, అదేదనగా:-

"(2) జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయము, కాకినాడ యొక్క విభజించదగు నిధులను రెండు విశ్వవిద్యాలయముల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారము జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయము-గురజాడ, విజయనగరము (జెఎన్‌టియు-జివి)తో దామాషా ప్రకారముగా విభజింపబడవలెను."

అనుసూచి-IIనకు సవరణ.

3. ప్రధాన చట్టపు అనుసూచి-II లోని పట్టిక నందు,-

(i) గడి (1)లోని వరుస సంఖ్యలు 1,2 మరియు 3లను వరుస సంఖ్యలు 2, 3 మరియు 4గా వరుసగా తిరిగి అంకె వేయబడవలెను;

(ii) గడి (3)లో తిరిగి అంకె వేయబడిన వరుస సంఖ్య 2కు ఎదురుగా గల అయిటములు 1,2 మరియు 3లను వదిలివేయవలెను మరియు అయిటములు 4, 5, 6, 7 మరియు 8లను వరుసగా అయిటములు 1, 2, 3, 4 మరియు 5లుగా తిరిగి అంకె వేయబడవలెను;

(iii) ఆ విధంగా తిరిగి అంకెవేయబడిన వరుస సంఖ్య 2కు ముందు వరుసగా గడులు (1), (2), (3) మరియు (4)లలో ఈ క్రింది నమోదులను చేర్చవలెను, అవేవనగా:-

| | | | |
|---|---|---|---|
| 1. | జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయము- గురజాడ, విజయనగరము | ఈ జిల్లాలో చేరి వున్న ప్రాంతము<br>1. శ్రీకాకుళము<br>2. విజయనగరము<br>3. విశాఖపట్టణము | విజయనగరము |

## ఉద్దేశాలు - కారణాలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము విద్యారంగంలో వేగంగా అడుగులు వేస్తున్నందున మరియు జాతీయ విద్యా విధానములో ఉద్దేశించినట్లుగా ప్రవేశ సౌలభ్యాన్ని మరియు నాణ్యతను మెరుగుపరచుటకు కట్టుబడి ఉన్నందున, 2030 నాటికి రాష్ట్రములోని ప్రతియొక జిల్లాలో లేదా దానికి దగ్గరలో ఒక పెద్ద బహుళ విభాగ ఉన్నత విద్యా సంస్థను ఏర్పాటు చేయవలెనని జాతీయ విద్యా విధానము, 2020 సిఫారసు చేస్తున్నందున, దీనిని సాధించుటకుగాను రాష్ట్రంలోని ప్రతియొక జిల్లా కనీసము ఒక రాష్ట్ర విశ్వవిద్యాలయమును కలిగియుండవలెను. అయితే, విజయనగరము జిల్లాలో రాష్ట్ర విశ్వవిద్యాలయం లేదు. ఆ ప్రకారంగా, జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయము - గురజాడను, విజయనగరములో (జెఎన్‌టియు-జివి, విజయనగరము)ను స్థాపించవలెనని ప్రభుత్వము ప్రతిపాదిస్తున్నది.

2. ప్రతిపాదిత సవరణ ఉత్తర ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర సాంకేతిక విశ్వవిద్యాలయము మాత్రమేకాగల జెఎన్‌టియు - గురజాడ, విజయనగరమును ఏర్పాటు చేస్తున్నందున. విశాఖపట్టణము, విజయనగరము మరియు శ్రీకాకుళము జిల్లాలలోని విద్యార్థులు ప్రతిపాదిత విశ్వవిద్యాలయము ద్వారా గణనీయంగా ప్రయోజనం పొందగలరు.

3. ప్రస్తుతము, జెఎన్‌టియు - కాకినాడ (జెఎన్‌టియు-కె)కు 238 కళాశాలలు అనుబంధం చేయబడి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని ఎనిమిది జిల్లాలకు వ్యాపించి ఉన్నందున, ప్రతిపాదిత విశ్వవిద్యాలయము, జెఎన్‌టియు-కె క్రింద ఉన్న ఎనిమిది జిల్లాలలోని మూడు జిల్లాలైన విశాఖపట్టణము, విజయనగరము మరియు శ్రీకాకుళము జిల్లాలను భర్తీ చేస్తుంది. బొబ్బిలి మరియు శ్రీకాకుళము చుట్టూ ఉన్న అనుబంధ కళాశాలలు జెఎన్‌టియు-కె నుండి చాలా దూరంగా ఉన్నాయి. విజయనగరము, పైన పేర్కొన్న మూడు జిల్లాలకు మధ్యగా ఉన్నది. ఆ విధంగా ప్రతిపాదిత విశ్వవిద్యాలయము, మూడు జిల్లాలలోని అనుబంధ కళాశాలలను పర్యవేక్షణ చేయవచ్చును మరియు తత్ఫలితంగా నియంత్రణను మెరుగుపరచవచ్చును.

4. అంతేకాకుండా, 2021 అక్టోబరు మాసం నుండి ఇప్పటికే 2021-22 విద్యా సంవత్సరం ప్రారంభమయినందుననూ ఆ ప్రకారంగా, ఇక ఏ మాత్రం జాప్యం లేకుండా 2021-22 విద్యా సంవత్సరం నుండి అమలులోకి వచ్చే విధంగా విశ్వవిద్యాలయం కార్యవిధిని పాటించే విధంగా చేయడానికి, విశ్వవిద్యాలయాన్ని స్థాపించడం అనివార్యమై ఉన్నది.

పై లక్ష్యాలను సాధించే క్రమంలో, జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయాల చట్టము, 2008ని తగు రీతిగా సవరించాలని ప్రభుత్వము నిర్ణయించినది.

ఈ బిల్లు పై నిర్ణయాల అమలుకు ఉద్దేశిస్తున్నది.

డా. ఆదిమూలపు సురేష్

విద్యాశాఖ మంత్రి

## ఆర్థిక వివరణ

జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయముల (సవరణ) చట్టము, 2008కి ఒక సవరణను తీసుకురావడానికి సంబంధించిన ప్రతిపాదన.

జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయము-గురజాడ, విజయనగరము (జెఎన్‌టియు-జివి)కి అవసరమైన నిధులను ప్రభుత్వము సమకూర్చును.

డా. ఆదిమూలపు సురేష్
విద్యాశాఖ మంత్రి

<u>ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.</u>

జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయముల (సవరణ) బిల్లు, 2021ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

డా. ఆదిమూలపు సురేష్
విద్యాశాఖ మంత్రి

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.